



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 25 సెప్టెంబర్ 2025 - పేజీలు 8


# అభివృద్ధిపై చెరగని సంతకం

- ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెని క్రిస్టీనా
- నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు
- 163 కోట్లతో ఉమ్మడి జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు
- 112 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు
- 108 మందికి పదోన్నతులు
- 64 లక్షలతో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ - 88.53% ఉత్తీర్ణత



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్**

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా పదవి బాధ్యతలు చేపట్టి నాలుగేళ్ల కాలంలో గుంటూరు పల్నాడు బాపట్ల జిల్లాల్లో అభివృద్ధిపై చెరగని సంతకం చేశారు. 164 కోట్లతో మూడు జిల్లాల్లో గ్రామాల అభివృద్ధికి వివిధ రకాల పనులకు నిధులు కేటాయింపు చేశారు నాలుగేళ్లలో అలుపెరగక అభివృద్ధికి ఆనవాళ్లుగా నిలిచారు. ఈ నాలుగు సంవత్సరాలలో చైర్పర్సన్ హెని క్రిస్టినా చేసిన వివిధ రకాల కార్యక్రమాల వివరాలు ఒకసారి పరిశీలిస్తే ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న 108మంది అన్ని క్యాడర్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు. అదేవిధంగా 112 మందిని కారుణ్య నియమకాల కింద ఉద్యోగాలు కల్పించారు 61 లక్షల జిల్లా పరిషత్ నిధులు ఖర్చు చేసి 34,747 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను ఉచితంగా పంపిణీ చేశారు. దీనివలన గుంటూరు జిల్లాలో 88.53% ఉత్తీర్ణత సాధించారు కారంపూడి మండలం ఒంపిచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయిలో అత్యధిక ర్యాంకును సాధించారు అదేవిధంగా 54.39 లక్షల రూపాయలతో పౌష్టికి ఆహారం అందించారు. జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణకు జిల్లాస్థాయి ఆస్తుల పరిరక్షణ కమిటీ నియామకం చేశారు. ఈ కమిటీలు జడ్పిటిసి సభ్యులతో పాటు

మిగతా 3వ పేజీలో

## డయేరియాపై అపోహలు వద్దు

### కలెక్టర్ తమీమ్ అన్సారియా



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

డయేరియాపై ప్రజలు అపోహలకు గురికావద్దని, కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటూ, ఇంటిలో సిద్దం చేసిన ఆహారాన్నే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. బుధవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రగతి నగర్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జీఎంసీ మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులులతో కలిసి జిఎంసి సిద్దం చేసిన కిట్స్ పంపిణీ చేసి స్థానిక ప్రజలతో మాట్లాడి, సదరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ కిట్లను పరిశీలించి యాదవబజార్ లోని శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డయేరియా, సీజనల్ వ్యాధుల నియంత్రణకు నగరపాలక సంస్థతో కలిసి జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే జిజిహెచ్ లో చికిత్స పొందుతున్నవారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. డయేరియా కేసులు నమోదు అయిన ప్రాంతాలను ప్రత్యేక జోన్లగా పరిగణించి, ఇంటింటికి యాక్టివ్ సర్వైలెన్స్ చేయడం, మెరుగైన పారిశుధ్య పనులు, రక్షిత నీటి సరఫరాల కోసం జిల్లా అధికారులను ఒక్కో వార్డ్ కి విధులు కేటాయించామని తెలిపారు. ప్రజలు కూడా నీటిని కాచి చల్లార్చి త్రాగాలని, ఆహారాన్ని కూడా ఇంటిలో సిద్దం చేసుకున్నదే తీసుకోవాలి తప్ప బయట ఆహారం తీసుకోవద్దని సూచించామన్నారు. ఏ విధమైన ఆరోగ్య సమస్యలు ఉన్నా తక్షణం మెడికల్ క్యాంప్ లేదా పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని, అక్కడ వైద్యులు, అవసరమైన మందులతో సిబ్బంది సిద్దంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం కూడా నిలకడగా

మిగతా 3వ పేజీలో

## తాగునీటి శాంపిల్స్ ల్యాబ్‌కి పంపండి

### కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నగర పాలక సంస్థ పరిధిలో డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో విధులు కేటాయించబడిన జిల్లా (నోడల్) అధికారులు ప్రతి రోజు త్రాగునీటి శ్యాంపిల్స్ తీసి, ల్యాబ్ కి పంపేలా పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో నియంత్రణ చర్యల కోసం జిల్లా కలెక్టర్ విధులు కేటాయించిన నోడల్ అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నోడల్ అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాలలో ఏఎన్ఎంలు, సచివాలయ కార్యదర్శులు చేపట్టిన డయేరియా అవగాహన కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. డయేరియా లక్షణాలతో మెడికల్ క్యాంప్ కు వచ్చే వారు, వారిలో అక్కడే చికిత్స తీసుకునేవారు, జిజిహెచ్ కి రిఫర్ చేయబడే వారి వివరాలను నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే ప్రతి ఇంటికి చేపట్టిన యాక్టివ్ సర్వైలెన్స్ సమర్దవంతంగా జరిగేలా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో జిఎంసి సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉంటారని, నోడల్ అధికారులు తమ దృష్టికి వచ్చే త్రాగునీటి, పారిశుధ్యం వంటి సమస్యలను వారితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. నోడల్ అధికారుల దృష్టికి ఏమైనా సమస్యలు ఉంటె వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# స్కంధ మాత దేవి గా అమ్మవారు



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**
దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు బుధవారం అమ్మవారిని విశేషం గా అలంకరించారు. శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం (శివాలయం) లో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానంలో అర్చకులు వడ్లమూడి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని స్కంధ మాత దేవి అలంకారంలో అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తదనంతరం పెదనందిపాడు భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని అర్చకులు బట్టుస్వామి పట్టాభి, రమణలు అమ్మవారిని అన్నపూర్ణ దేవి అలంకారంలో అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సీజనల్ వ్యాధుల పై సమీక్ష సమావేశం



**తెనాలి, మేజర్ న్యూస్ :**
సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు ఆందోళన చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ పి శ్రీకాంత్ సూచించారు. పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు బుధవారం వార్డ్ హెల్త్ సెక్రటరీ సెక్రటరీ తో సమీక్షసమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల దృష్ట్యా కలరా, డయేరియా వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచినీటి సరఫరాలో లోపాలు లేకుండా చూసుకోవాలని యూనిటీ సెక్రటరీలను ఆదేశించారు. హెల్త్ సెక్రటరీలు ఇంటింటికి తిరిగి ప్రజారోగ్యంపై సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే రాగాలని కోరారు. మంచినీటి పైపుల ద్వారా వచ్చు నీరు రంగు మారినా, వాసన ఉన్న పైపుల లీకేజీలు ఉన్నా వెంటనే మీ పరిధిలోని సచివాలయ సిబ్బందికి లేదా మున్సిపల్ సిబ్బందికి తెలియచేయాలని కోరారు. తెనాలి పురపాలక సంఘము నందు ప్రత్యేకంగా 18004256468 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని అన్నారు. మెడికల్ హెల్త్ ఆఫీసర్ యేసు బాబు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా దృష్టిలో పట్టణంలో ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నిదానాల కన్నా నేత్రదానం గొప్పది

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో బుధవారం కాకాని శంకర్ కంటి జిల్లా అందత్య సౌజన్యముతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరములో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ గుత్తికొండ శ్రీనివాస రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా నేత్రదానం గొప్పదని శంకర్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నలుమూలన ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం శుభపరిణిమన్నారు. ఈ శిబిరంలో 150 మంది రోగులు హాజరు కాగా 25 మందికి శుక్లాలుగా గుర్తించినట్లు డాక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉచితంగా పరీక్షలు షుగర్, బిపి లకు ఉచిత మందులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ కంటి వైద్య సిబ్బంది సైదులు,రాంబాబు,శ్రీనివాస్ రెడ్డి,వంగా పిచ్చి రెడ్డి,చల్లపల్లి పానయ్య,ఆర్ఎంపీ డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ప్రకాశం బ్యారేజ్ నుండి పెరుగుతున్న వరద నీటి విడుదల


**– లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**

**తెనాలి, మేజర్ న్యూస్ :**
ప్రకాశం బ్యారేజ్ కు వరద నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో కృష్ణ నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశిస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్ నుండి నీటి విడుదల బుధవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో 4.55 లక్షల క్యూసెక్కులు ఉన్నట్లు తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తున్నారు. నీటి విడుదల మరింత పెరగనున్న నేపథ్యంలో కృష్ణనది పరివాహక ప్రాంత అధికారులను అప్రమత్తం చేశారు. ప్రకాశం బ్యారేజ్ నుండి వరద నీరు భారీగా విడుదల అవుతుండటంతో విద్యుత్ శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని తెనాలి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా కృష్ణానది పరివాహక లంక గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు తమ సిబ్బంది కరకట్ట వెంబడి నిరంతరం గస్తీలో ఉన్నట్లు తెలిపారు. తెనాలి తహశీల్దారు కె వి గోపాల కృష్ణ బుధవారం కొల్లిపర మండలం అన్నవరపు లంక తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ప్రకాశం బ్యారేజ్ నుండి నీటి విడుదల పెరిగే అవకాశం ఉండడంతో లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.



వరద ముంపు నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆహార పదార్థాల నిల్వకు గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశించారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :**
పెదకాకాని మండల పరిధిలోని అగతవరప్పాడు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సంవత్సరం నుండి సబ్బులు నూనె యూనిఫామ్ గ్లౌజులు మాస్కులు ఇవ్వలేదని వెంటనే సబ్బులు నూనె యూనిఫాం గ్లౌజులు మాస్కులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐసౌకర్యం కల్పించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి పి. మీనాక్షి మాట్లాడుతూ వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రాజా రమేష్ ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె బాబు,జె కామేశ్వరరావుజి రత్నకుమారి. కె కీర్తి. టి ధర్మరాజు. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పని గంటల పెంపుపై నిరసన

**తెనాలి, మేజర్ న్యూస్ :**
శాసనసభ ఆమోదించిన పని గంటల పెంపు చట్టాన్ని వ్యతిరేకిస్తూ కొల్లిపర పంచాయతీ కార్మికులు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కొల్లిపర ఏరియా నాయకులు ములక శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమని మరింత దోపిడీ చేయడం కోసం ఈ చట్టాన్ని చేశారని కార్మిక వర్గం ఇలాంటి విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం బిల్లు ప్రవేశపెడితే బిల్లును ఓడించాల్సిన వైసిపి వ్యతిరేకంగా ఓటు చేయకుండా వాకౌట్ చేయటం ఎవరికోసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కార్మిక కోడ్లలో భాగంగా ఇలాంటి సవరణలు ప్రవేశపెడుతున్నారని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎన్. భావన్నారాయణ, కార్మికులు జి. సుందర్రావు, ఎం. రమేష్, దీనమ్మ, సుజాత, మరియమ్మ, ఏసు పాదం, పిచ్చయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు ప్రదర్శన స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– డిపిఓ సాయికుమార్**



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి బి.సాయి కుమార్ కోరారు. సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కొరకు కరపత్రాల పంపిణీ, ప్రచార రథాన్ని బుధవారం గుంటూరు మండలం లాలుపురం గ్రామంలో డిపిఓ ప్రారంభించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు కాచి చల్లార్చిన నీరు తాగాలని అయన సూచించారు. మండలంలోని 11 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బండి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సుభాని, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నకరికల్లు మండలం చీమలమర్రి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**నకరికల్లు మేజర్ న్యూస్ :**
నకరికల్లు మండలంలోని చీమలమర్రి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కే.దేవదాసు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు ఖర్చు తగ్గించి నికర ఆదాయం పెరిగే విధంగా సాగు చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ వారు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సిఫార్సు చేసినటువంటి మోతాదు మేరకే రసానియక ఎరువులు వాడాలని , బాస్వరం సంబంధిత ఎరువులను వరి పంటలో పైపాటగా వాడకూడదని, సూటి ఎరువులైన యూరియా, ఎం ఓ పి ఎరువుల మాత్రమే వరి పంటలో పై పాటగా చల్లాలని రైతులకు తెలియజేశారు. భూసార పరీక్ష పత్రాలను రైతులకు పంపిణీ చేయడం జరిగినది. ఖరీఫ్ లో సాగు చేసిన పంటలన్నిటిని కూడా రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఈపంట నమోదు చేయించుకోవాల్సిందిగా రైతులకు తెలియపరిచారు. కౌలుదారులు సంబంధిత పత్రాలతో ఆయా గ్రామాల్లోని వీఆర్వోలను సంప్రదించి కౌలు ధ్రువీకరణ పత్రాలు (CCRC) పొందవలెనని కౌలు రైతులకు తెలియపరిచారు.
ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎస్ రాజశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# అభివృద్ధిపై చెరగని సంతకం

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు జిల్లాల ఆర్డీవోలు సభ్యులుగా ఉన్నారు జిల్లా పరిషత్ కు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ వ్యవసాయ భూములు కృష్ణా పరివాహక ప్రాంతంలోని పడవ బల్లకట్టుకు సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలు వసూలు చేయుటకు చర్యలు తీసుకున్నారు 2024- 25 సంవత్సరానికి సంబంధించి ఒక కోటి మూడు లక్షల 68 వేల రూపాయలను వసూలు చేశారు. అదేవిధంగా 25 -26 సంవత్సరానికి కృష్ణా నది పరివాహక ప్రాంతం నందు రేవులు పడవలు బల్లకట్టును నడుపుకోవడానికి బహిరంగ వేలం నిర్ణయించి సుమారు కోటి రూపాయల ఆదాయాన్ని జిల్లా పరిషత్తుకు సమకూర్చారు డి పి ఆర్ సి శిక్షణా కేంద్రం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రెండు కోట్లు మంజూరు చేయగా వాటితో జిల్లా ప్రజా పరిషత్ కు చెందిన స్థలంలో 500 గజాల లో భవన నిర్మాణం చేపట్టారు మేడికొండూరు మండలం కైలాసగిరి ఆలయానికి వెళ్లే రహదారి లో బీటీ రోడ్డును వేశారు అదేవిధంగా కోటప్పకొండ భక్తుల సౌకర్యార్థం మంచినీటి సరఫరా కొరకు ఇతర అవసరాల కోసం ప్రభుత్వం కోరిన విధంగా 60 లక్షలు జిల్లా పరిషత్




నిధులు మంజూరు చేశారు కారంపూడి గోవాడ క్వారీ తిరుణాల సంబంధించి జిల్లా పరిషత్ నిధులు ప్రతి సంవత్సరం మంజూరు చేయడం జరుగుతుంది. ఇటీవల తురకపాలెం గ్రామంలో అనుకోని విపత్తు సంభవించి ఐదు నెలల 28 మంది మరణించడం తెలిసిన విషయమే అక్కడ సైడ్ కాలువల నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుండి 25 లక్షల రూపాయలు కొత్త పైపులే నిర్మాణానికి మంజూరు చేశారు. గుంటూరు జిల్లా పరిషత్తు భవనం శిథిలావస్థకు చేరినందున ప్రస్తుతం మరమ్మతులు చేపట్టారు అయితే నూతన భవన నిర్మాణానికి చైర్మన్ హెని క్రిస్టినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్లను కలిసి నిధులు మంజూరు చేయాల్సిందిగా ఎస్టిమేట్ పత్రాలను అందజేశారు వారు పరిశీలించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు సమగ్ర గ్రామీణ అభివృద్ధి లక్ష్యంతో చైర్పర్సన్ క్రిస్టియన్ మూడు జిల్లాల్లో సమాన అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని చెప్పటంలో అతిశయోక్తి లేదు అందరూ ఎంపీలు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు జడ్పిటిసిలు ప్రజాప్రతినిధుల సహకా రంతో చైర్మన్ తన పరిపాలన విజయవంతంగా కొనసాగిస్తున్నారు మంచికి మారుపేరుగా అందరి మన్ననలతో చైర్ పర్సన్ క్రిస్టినా పాలన కొనసాగిస్తున్నారు.

# డయేరియాపై అపోహలు వద్దు : కలెక్టర్ అన్సారియా




(మొదటి పేజీ తరువాయి)

ఉందని, డిశ్చార్జ్ శాతం కూడా పెరుగుతుందన్నారు. ప్రగతి నగర్ లో పారిశుధ్య పనులను జిఎంసి సిబ్బంది చేపట్టారని, బయో టాయ్ లెట్స్ ఏర్పాటు కూడా చేయనున్నామన్నారు. జీఎంసీ మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ గత 10 రోజులుగా కురుస్తున్న వర్షాల వలన పలు ప్రాంతాల్లో డ్రైన్లు పొంగి సమస్యలు ఏర్పడ్డాయని, నగరపాలక సంస్థ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో మెడికల్ క్యాంప్ ల ఏర్పాటు చేశారని, మరో 15 రోజులపాటు క్యాంప్ లను కొనసాగించాలని కలెక్టర్ ని కోరామన్నారు. ప్రజలు కూడా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, కాచి చల్లార్చిన నీటినే తీసుకోవాలని సూచించారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పేదల నివాస ప్రాంతాల్లో సమగ్ర మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో భాగమైన ప్రగతి నగర్ లో హ్యాండ్ వాష్, లై బాయ్, ఓఆర్ఎస్, ఫినాయిల్, న్యాప్ కిన్లతో 1000 కిట్లను అందించామని, ఇతర ప్రాంతాల్లో కూడా అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా ప్రాంతాలకు నగరపాలక సంస్థ త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని , వాటిని కూడా ప్రజలు కాచి చల్లార్చే త్రాగాలన్నారు. డయేరియా బారిన పడిన వారితో మాట్లాడితే, వారిలో ఎక్కువ మంది పలు ప్రాంతాల్లో ఆహారం తీసుకున్న అనంతరమే ఆరోగ్య సమస్యలు వచ్చాయని తెలిపారన్నారు. ఇప్పటికే బోర్ వేల్స్, ఆర్.ఓ ప్లాంట్ ల నీటిని కూడా పరీక్షల కోసం ల్యాబ్ లకు పంపామని, రిపోర్ట్ మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రైన్ లో లేదా సమాంతరంగా ఉన్న త్రాగునీటి పైప్ లైన్లను యుద్ధప్రాతిపదికన షిఫ్ట్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామని, నెల రోజుల కాలంలో నగరంలో ఆ విధంగా ఉన్న అన్ని లైన్లను షిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ డయేరియా ప్రాంతాల్లో మెడికల్ క్యాంప్ లు, మొబైల్ మెడికల్ క్యాంప్ లు, ఆహార, నీటి నాణ్యత పరీక్షా కెంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రగతి నగర్ లో సిసి రోడ్లు, డ్రైన్ల ఏర్పాటుకు అతి త్వరలో పనులు ప్రారంభం కానున్నాయన్నారు. కష్ట కాలంలో పేదలకు ప్రభుత్వం తరుపున పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, స్వంత వైద్యంకు వెళ్లవద్దని సూచించారు. కార్యక్రమంలో డిఎం & హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, నగరపాలక సంస్థ ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రారామిరెడ్డి, అధికారులు సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రాజుపాలెంలో పోషణ మాసోత్సవాలు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజుపాలెంలో పోషణ మాసోత్సవాలు జరిగాయి. స్వస్థనారి సశక్త్ పరివార్ కార్యక్రమాల్లో భాగంగా సత్తనపల్లి ప్రాజెక్టు రాజుపాలెం మండలం గణపవరం గ్రామం నందు 1సచివాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో స్థానిక ఉత్పత్తులు బొమ్మలు పోషకాహార పదార్థాలపై అవగాహన డి ఐ వై బొమ్మలు తయారీ స్థానిక వంటల ప్రదర్శనలు , బాలామృతం యొక్క ప్రాధాన్యత పోషణాభి పడాయి భి పోషకాహార విలువలు మరియు నూనె చక్కెర ఉప్పు వాడకం నియంత్రణ గురించి చర్చిస్తూ పోషణ మాసోత్సవాల ప్రాముఖ్యత గురించి ఒక మహిళ చదువు కుటుంబానికి వెలుగు అనే అంశంపై అవగాహన కల్పిస్తూ బాలిక విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ కరివేపాకు మునగాకు వంటి కూరలు పండ్లు గురించి తెలియజేస్తూ తల్లులందరికీ తండ్రులకు బిడ్డల యొక్క అపార్ ఐడి ఆవశ్యత ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, పి ఎం వి వై గురించి తెలియజేస్తూ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ కార్యక్రమాన్ని కొనసాగించటం జరిగింది. కార్యక్రమంలో అధికారులు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.





## అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో
# ఆనందం వెల్లివిరియాలి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం గోరంట్లలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సొసైటీ ( పెద్ద గుడి ) సన్నిధిలో అన్నపూర్ణ దేవి అలంకారణలో ఉన్న అమ్మవారిని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ దర్శించుకున్నారు. వేద పండితులు ధర్మచరణ్ కు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో శుభకార్యం అని, అమ్మవారి ఆశీస్సులు అందరూ పొందాలని, సమాజం మంచిదిశగా నడవాలని కోరారు. దసరా పండుగ అనేది విజయానికి, ధర్మానికి, సత్యానికి ప్రతీక. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం నిండాలని అన్నారు. ఈ పండుగ మనకందరికీ మంచి మార్గాన్ని చూపే శక్తి కలిగించాలని, సమాజం శ్రేయస్సు కోరుతూ, జీవన విధానంలో ధర్మం పాటించాలని పిలుపునిచ్చారు. అమ్మవారి కృపతో అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలిపారు. దేవస్థానం ఆవరణలో బతుకమ్మ సంబరాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, దేవస్థాన చైర్మన్ కంచర్ల ఆంజనేయులు , అధ్యక్షులు యర్రంశెట్టి శెట్టివేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి గజవల్లి శివన్నారాయణ, కోశాధికారి దేవరశెట్టి సురేష్, ఉపాధ్యక్షులు దేవరశెట్టి (చిన్ని )సత్యనారాయణ, ఆళ్ల శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఫ్లై టెక్ ఏవియేషన్ అకాడమిని సందర్శించిన కలెక్టర్ కృతికా శుక్లా



**నరసరావుపేట మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం సాయంత్రం మాచర్ల మండలం నాగులవరం గ్రామములో ఉన్న ఫ్లై టెక్ ఏవియేషన్ అకాడమిని సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్లై టెక్ ఏవియేషన్ అకాడమి (సాగర్ ఎయిర్ (స్ట్రిప్) వివరాలను సంబందిత అకాడమి ఫౌండర్ కెప్టన్ మమతను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమములో జిల్లా రెవెన్యూ అధికారి మురళి, అకాడమి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడండి : కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మున్సిపల్, వైద్యారోగ్య శాఖ ఇతర అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా, నగరపాల సంస్థ కమిషనర్ పులి శ్రీనివాస్ తో కలిసి నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణపై వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ, డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులుగా నియమించిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ పాత గుంటూరు లో డయేరియా కేసులు నమోదవుతున్న తొమ్మిది సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో ముందస్తు నివారణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకొని, అనారోగ్య లక్షణాలు ఉన్నవారిని వెంటనే వైద్య శిబిరాలకు తరలించి చికిత్స అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తికి కారణాలు విశ్లేషించేందుకు వివిధ శాఖలు చేపడుతున్న నియంత్రణ చర్యలు, తనిఖీలు, పరీక్షల ఫలితాలు, వైద్య సేవలు, చ జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా వైద్య శాఖ అధికారి విజయలక్ష్మి, జి జి హెచ్ సూపరింటెండెంట్ రమణ యసశ్వి, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి, నగరపాలక సంస్థ సి ఎం హెచ్ ఓ శోభారాణి, ప్రత్యేక అధికారులుగా నియమించిన జిల్లా అధికారులు మార్కెటింగ్ శాఖ ఏడి నరసింహారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీంద్రబాబు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మురళి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, ఫుడ్ సేఫ్టీ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక

































## ఈతకు వెళ్ళి ప్రమాదశాత్తు విద్యార్థి మృతి




**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**
ఈతకు వెళ్లిన ప్రమాదావశాత్తు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం పెదనందిపాడు మండల పరిధి లోని గోరిజవోలుగుంటపాలెం గ్రామానికి చెందిన కాంద్రు నితిన్ (20) ఉదయం 11 గంటలకు రావిపాడు గ్రామ సమీపంలో వర గాని కాలువ వద్ద ఈతకు వెళ్ళి ప్రమాదశాత్తు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో బిఏస్సీ థర్డ్ ఇయర్ చదుతున్నట్టుగా వారి బంధువులు తెలిపారు.

## మండల గ్రామాల్లో పొలం పిలుస్తుంది : ఎం ఏ ఓ ఆర్ విజయ్ బాబు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు, మోరంపూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఎం.ఏ.ఓ.ఆర్ విజయబాబు నిర్వహించారు. గ్రామాల్లోని వ్యవసాయ ఉద్యానవన పంటలను పరిశీలించారు. రానున్న రోజుల్లో అధిక వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ ముగిస్తున్నందున. రైతులందరూ సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ పంట నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు.

## శ్రీ కాశి అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ మహంకాళి అమ్మవారు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు బుధవారం శ్రీ కాశి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయ పూజారులు శ్రీ కాశి అన్నపూర్ణా దేవిగా అలంకరణ చేయడంతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు శ్రీ కాశి అన్నపూర్ణ దేవిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మొక్కలు ఎక్కువగా నాటాలి

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**
మొక్కలు ఎక్కువగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, వాటి వలన వాతావరణం కలుషితం కాదని మానవ మనడగకు ముప్పు రాదని బీజేపీ గుంటూరు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటలక్ష్మి అన్నారు. పెదనందిపాడు మండలంలోని వరగాని అంకమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణం లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వెంకట లక్ష్మీ మాట్లాడుతూ భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు ఆదేశాల మేరకు దేశమంత సేవ పక్షోత్సవాలు జరుపుకుంటున్నామని, అన్ని చోట్ల మెడికల్ క్యాంపలు కూడా జరుగుతున్నాయని వాటిని విజయవంతం కావటానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. దేవస్థానం ప్రాంగణం చుట్టూ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పెదనందిపాడు మండల పార్టీ అధ్యక్షులు వెలగ గంగాధరరావు, కూటమి నాయకులు తెళ్ళ అనిల్ చౌదరి, చెన్నుపాటి సురేంద్ర, బండారు రాంబాబు, బయ్యా మహేష్, కల్లూరి కృష్ణ, కల్లూరి నాగేశ్వరరావు, సురేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కరాలపాడు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాన్ని తనిఖీ నిర్వహణ కార్యక్రమం

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని కరాలపాడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు రక్త పరీక్ష చేయు గదిని, మెడికల్ స్టోర్ ను, వాక్సినేషన్ ఐ ఎల్ ఆర్ ను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న రోగులతో మాట్లాడి వాళ్ల ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు వారికి సీజన్లో వచ్చే రోగాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులలో కాచి చల్లార్చిన నీటిని మాత్రమే సేవించాలని లేకపోతే తగు రోగాలు వ్యాపిస్తాయని తెలిపారు.

## శ్రీఅన్నపూర్ణదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా ఉత్సవాలలో భాగముగా బుధవారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారములో భక్తులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబ శివరావు పర్యవేక్షణలో ఉదయం సుప్రభాత సేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనములు, పంచగవ్యప్రాశన, మహన్యాసపూర్వక ఏకాథ రుద్రాబిషేకములు, నవావరణార్చనలు, సాయంత్రం శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పంచహారతులు, ఆలయ ప్రదక్షణ, తీర్ధప్రసాదములు వినియోగము జరిగినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. యాగశాల నందు భక్తులు రుద్ర, చండీ హెూమములు జరిపించుకున్నారు. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు అన్నప్రసాదము స్వీకరించినారు.
సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా బుధవారము సాయంత్రం గం. 5. 30 నుండి కె.రాజేంద్ర, గుంటూరు వారిచే సంగీతకచేరి, సంకల్ప నాట్య కళాక్షేత్రం, హైదరాబాదు వారిచే కూచిపూడి నృత్యం, శ్రీ గోరంట్ల సింగరకొండయ్య, మద్దిరాల వారిచే రుద్రవీరభద్ర విజయం (రక్షయజ్ఞం) పూర్తి నాటకం భక్తులను రంజింపజేసినవి. ఉత్సవాల 4వ రోజు గురువారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు శ్రీ కాత్యాయనిదేవిగా భక్తులను అనుగ్రహిస్తారని ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు




**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం డిగ్రీ పూర్తి చేసుకొన్న విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభు త్వం వారు నిర్వహించిన ఏపీ పీజీ సెట్ – 2025లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి వివిద విశ్వ విద్యాలయాలలో ప్రవేశాలు పొందినారు. ఆంధ్రా యూనివర్సిటీ లో ఇద్దరు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 14 మంది , యోగి వేమన విశ్వవిద్యాలయం లో ముగ్గురు , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఐదు మంది మొత్తం వివిద 24 మంది ప్రతిష్టాత్మక మైన విశ్వవిద్యాలయాలలో ఎం కామ్, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, విభాగాలలో ప్రవేశాలు సాదించినారు ఈ సందర్భంగా ది. 24-09-2025 న కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కొల్లు శ్రీనివాస రావు మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



## ఆంధ్ర ప్యారిస్ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**తెనాలి, మేజర్ న్యూస్ :**
స్థానిక పురపాల సంఘ కౌన్సిల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. మున్సిపల్ మేనేజర్ విల్సన్ జయకర్, రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా సీనియర్ అసిస్టెంట్ ఎం ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులుగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం సాంబశివరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ టీవీఎస్ ఎన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా సీనియర్ అసిస్టెంట్ టి సుసన్, కోశాధికారిగా సీనియర్ అకౌంటెంట్ ఎండి బాబా తాజుద్దీన్, సంయుక్త కార్యదర్శులుగా జూనియర్ అసిస్టెంట్ పి జోసెఫ్, సీనియర్ అసిస్టెంట్ వాణిశ్రీ ఎన్నికయ్యారు. మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన పాలకవర్గ సభ్యులుగా ఎంపికైన వారికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది అభినందించారు.

## మాచవరం అన్నపూర్ణాదేవిగా రేణుక అమ్మవారు నరసింహారావు



**మాచవరం, మేజర్ న్యూస్ :**
దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి అమ్మవారిని సంతాన లక్ష్మీగా అలంకరించడం జరిగిందని కళ్యాణ మండపం అధ్యక్షులు సీహెచ్.నరసింహారావు అన్నారు. శివాలయంలోని భ్రమరాంబ అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చెన్నాయపాలెంలోని శ్రీ రేణుక మహిషాసురుని మర్ధిని అమ్మవారు అన్నపూర్ణదేవిగా ఆలయ అర్చకులు జానపాటి సీతారామశర్మ బెల్లంకొండ సత్యానంద శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతుల సమేతంగా అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 400 మందికి చీరల పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :**
సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తహసిల్దార్ కెవి గోపాలకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక రామలింగేశ్వరపేటలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో దసరా పండుగ సందర్భంగా సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో400 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమానికి తెనాలి తహసీల్దార్ గోపాలకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గం అధ్యక్షులు జోన్నాదుల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, దసరా పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కంకిపాటి రమేష్ కుమార్, బి సుధాకర్ సభ్యులు బొమ్ము రామకృష్ణారెడ్డి, కాకుమాను ఉమాశంకర్, అవధానుల సత్యదేవ్, పూర్ణ. ఐజెయు సభ్యులు ఓతుకోలు మార్కండేయులు, హైకోర్టు న్యాయవాది వింజమూరి ప్రసాద్, రఘునాథ్, సిప్లా సాయి, స్థానిక నాయకులు రావూరు కృష్ణ, చంద్రమెహన్, కందుల సునీల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు నిందితులు అరెస్టు

**– సొత్తు స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు గుంటూరు ఈస్ట్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 19వ,తేదీన పాత గుంటూరు యాదవ బజార్ కు చెందిన అల్లం సాయి తేజ, ప్రస్తుత నివాసం ఉంటున్న పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం, నిండుజర్ల గ్రామానికి చెందిన తోకల భాస్కర్ అను వారు పాత గుంటూరుకు కాకుమాను శివలీల ఇంటిలో ఉన్న బీరువాను పగలకొట్టి రూ. 2 లక్షల , 10 వేలు దొంగిలించినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సొత్తు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన ఆళ్ళ వెంకట్

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బుచ్చి రామ్ ప్రసాద్ ఎన్ ఆర్ ఐ టీడీపీ లాస్ ఏంజిల్స్ అధ్యక్షులు వెంకట్ ఆళ్ల మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. బుధవారం విజయవాడ లో కలిసిన ఆయన మీ నాయకత్వం లో బ్రాహ్మణ సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తు పుష్ప గుచ్చం అందచేసి అభినందనలు తెలియజేసారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల



**వినుకొండ మేజర్ న్యూస్ :** బోసు బొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఈరోజు ఆలయంలోని మూల విరాట్ అయిన అమ్మవారికి సహజ సిద్ధమైన అరటి పళ్ళతో అలంకరించారు కళ్యాణ మండపము నందు ప్రత్యేక అలంకారం శ్రీ రాజరాజేశ్వరి కొలువు తీర్చారు మరియు బాలికలచే ప్రత్యేక భరతనాట్యం మరియు కళ్యాణ మండపం ఆవరణలో 350 మంది మహిళల కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ ఈనెల 22వ తారీకు నుండి వచ్చే నెల రెండో తారీకు వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు ఆలయ కమిటీ వారు నిర్ణయించారు ఈ ఉత్సవాలకు పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు తెలిపారు పది రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం నందు ప్రతిరోజు కుంకుమ పూజలు చండీ హెూమములు వివిధ సాంస్కృతి కార్యక్రమములు పండగ నాడు సెమీ పూజా కార్యక్రమం అత్యంత వైభవ పేతంగా నిర్వహిస్తున్నట్టు అమ్మవారు ఊరేగింపుతో ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జొన్నలగడ్డ బాబ్జి గౌరవ అధ్యక్షులు తాతా వెంకట సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ అమర్నాథ్ రెడ్డి నగేష్ బాబు కోశాధికారి పెండ్యాల సురేష్ కొల్లిపర వెంకట నాగేశ్వరరావు మరియు సదావర్తి సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు



# ప్రశ్నార్ధకంగా.. వృక్షాల మనుగడ

**– హెచ్చు మీరుతున్న “ వృక్షాల మాఫియా “ ఆగడాలు**
**– ఆర్ అండ్ బి రహదారి పక్కనే మాయమవుతున్న పాత కాలం నాటి చెట్లు**
**– తరచూ జరుగుతున్నా కలప దొంగపై చర్యలు శూన్యం**



**సత్తెనపల్లి రూరల్ :** ప్రధాన రహదారి ప్రక్కనే పచ్చగా కళకళలాడుతూ సాయంత్రం కనిపించే పాత కాలంనాటి భారీ వృక్షాలు తెల్లవారే సరికి మాయమవుతున్నాయి. నేలబారు వం-కు కోసిన భూమిలో మొద్దులు మాత్రమే మిగులుతున్నాయి. లివృక్షాల మాఫియా కొందరు రెక్కి నిర్వహించి తెల్లవారుజామున చాక చక్యంగా చెట్లు నరికి కలప తరలించకపోతున్నారు. దుంగలను అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నవైనమిది.

**తరచూ మాయమవుతున్న వృక్షాలు :**

సత్తెనపల్లి – నరసరావుపేట ప్రధాన రహదారిలో 60– 70 సంవత్సరాల క్రితం చింతచెట్లు, ఇతర నీడనిచ్చే చెట్లను నాటారు. అవి రహదారి ఇరువైపులా చల్లదనాన్ని, ఏడాదికొకసారి చింతకాయల వేలం ద్వారా కాస్తో.., కోస్తో ఆదాయాన్ని ఇస్తున్నాయి. ఇసుక, మట్టి మాఫియా లాగా ముప్పాళ్ళ మండలంలో కలప మాఫియా తయారయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 15 నెలలోనే పదుల సంఖ్యల చెట్లు మాయమయ్యాయి.

**బొల్లవరం అడ్డరోడ్డు వద్ద చెట్లు నరికివేత :**

ప్రధాన రహదారి ప్రక్కనే బొల్లవరం అడ్డరోడ్డు వద్ద బుధవారం కొందరు వ్యక్తులు బ్రతికి ఉన్న ఏపుగా పెరిగిన చింత చెట్లను నరకటం స్థానికులు గమనించారు. వీటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ విధంగా మండలంలో ఎన్ఎస్పి కాలువ, ఆర్ అండ్ బి రహదారి,, గ్రామాల్లోని దూరంగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లోనికి ఎవరు పట్టించుకోని వృక్షాలను నరికి నరసరావుపేట కు తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు.

**ఎండిన చెట్ల పేరుతో మాఫియా ఆగడాలు :**

అక్రమ చెట్ల నరికివేత పై ఆర్ అండ్ బి... డిఈ, ఇ ఇ లను వివరణ కోరగా ఎండిపోయిన చెట్లకు నరికి వేసేందుకు వేలం నోటీసు ను సెక్షన్ ఆఫీస్ లో ఏర్పాటు చేసి, పాట దారులకు







సమాచారం ఇచ్చామని అధికారులు విడ్డూరంగా పేర్కొంటున్నారు. వేలానికి ఎలాంటి పత్రికా ప్రకటన ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రకటన ఇవ్వకుండా,, బహిరంగ వేలం నిర్వహించకుండా ఎవరికి సమాచారమిచ్చారో, ఎలా పాట పాడి వేలం దక్కించుకున్నారో అధికారులకే తెలియాల్సి ఉంది. మండలంలో తరచు ఇలానే జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవటంపై స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారుల తీరుపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ హరిత హంతకులపై చర్యలు తీసుకొని వృక్షాల మనుగడను ప్రశ్నార్ధకం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు

# ఎత్తిపోతల జలపాతం సందర్శించిన కలెక్టర్ కృతికా శుక్లా



**మాచర్ల మేజర్ న్యూస్ :** పర్యాటక ప్రాధాన్యం కలిగిన ఎత్తిపోతల జలపాతాన్ని బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సందర్శించారు. ఈ సందర్భంగా జలపాతం పరిసరాల్లో పర్యాటకులకు అందిస్తున్న సౌకర్యాలు, శుభ్రత, భద్రతా ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. స్థానిక అధికారులు కలెక్టర్‌కు పర్యాటకుల రాకపోకలు, ప్రస్తుత సౌకర్యాలు, అభివృద్ధి పనులపై వివరాలు అందించారు. జలపాతం వద్ద మరింత పర్యాటకులను ఆకర్షించే విధంగా ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖాధికారులకు సూచించారు. పర్యావరణానికి హానీ కలగకుండా పర్యాటక సౌకర్యాలు రూప కల్పన చేయాలని ఆమె సూచించారు. ఎత్తిపోతల జలపాతం అందాలు చూసేందుకు పెద్ద ఎత్తున పర్యాటకులు రాకపోకలు జరుపుకోవడంతో, పర్యాటక రంగ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు పట్ల ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా కనకదుర్గమ్మ వారి ప్రథమ వార్షికోత్సవం వేడుకలు

**రెంటచింతల మేజర్ న్యూస్ :**



కారంపూడి పట్టణంలో శుద్ధ గుంతల కాలనీలో ఘనంగా శ్రీ కనకదుర్గమ్మవారి ప్రథమ వార్షికోత్సవం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనమిప్పించారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు వేద మంత్రాలతో మార్మోగాయి. అనంతరం అమ్మవారికి అంగరంగ వైభవంగా భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెూమాలు ముగిసిన అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. అనంతరం గ్రామోత్సవము కార్యక్రమం నిర్వహించారు. దిలీప్ కుమార్, అనిల్ కుమార్ శర్మ, మారేపల్లి జగదీష్ ఆచార్యులు, రామానుజా చార్యులు ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 3202 గృహాలు సర్వే : డిఎం & హెచ్ ఓ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** అతిసార ప్రభావిత ప్రాంతాల్లో 50 బృందాలు 3202 గృహాలను సర్వే చేసిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అతిసార నివారణకు తీసుకున్న చర్యలు వివరించారు. నోడల్ అధికారులుగా నియమితులైన జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి తీసుకోవలసిన చర్యలు పై ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. బాలాజీ నగర్ , నెహ్రూ నగర్, రామిరెడ్డి తోట, యాదవ బజార్, సీతారాం నగర్, ప్రగతి నగర్, సంపత్ నగర్ లలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 50 బృందాలు విస్తృతంగా సర్వే చేపట్టి అతిసార లక్షణాలు ఉన్న బాధితులను గుర్తింపు, అవగాన కార్యక్రమాలు చేపట్టడం చేస్తూ అవసరం మేరకు మందులు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు సరఫరా జరుగుతుందని అన్నారు. 11 అతిసార లక్షణాలు గల వారిని, 4 జ్వరాలు గల వారిని గుర్తించి కేసులను ఆసుపత్రికి సిఫారసు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ సురక్షిత నీటిని ఆయా ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నారని తెలిపారు. ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతోందని వివరించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఇప్పటి వరకూ 185 కేసులు రిపోర్ట్ కాగా, 104 మంది బెడ్ల మీద ఉన్నారని, 81 మంది డిశ్చార్జ్ అయ్యారని, కొత్తగా చేరిన వాటిలో 8 కేసులు డిశ్చార్జ్ అయ్యారని, 23, 24 తేదీల్లో 17 కేసులు వచ్చాయని తెలిపారు. 168 నమూనాలు సేకరించగా 13 పాజిటివ్ వచ్చాయని, వాటిలో విబ్రియో (విబ్రియో) 3, సిగెల్లి (సిగిలి) 1, ఇ – కోలి 9 కేసులు ఉన్నాయన్నారు. 163 తాగు నీటి నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. నీటి ఆధారిత కీటకాలు వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.

# 50 వేల రూపాయల విలువైన 7 ఎకరాలకు సంబంధించిన వరిగడ్డి వామీ దగ్ధం



**గురజాల మేజర్ న్యూస్ :** గడ్డివామి అనుమానాస్పద స్థితిలో దగ్ధమైన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త 30వ బూత్ ఇంచార్జ్ నందమూరి రామకృష్ణ కు సంబంధించి చిన్న బావి సెంటర్ సమీపంలో దూబ చెరువుకి ఆనుకుని ఉన్న తన సొంత స్థలంలో సుమారు 7 ఎకరాలకు సంబంధించినటువంటి సుమారుగా 40 వేలనుంచి 50రూపాయల విలువైన వరిగడ్డిని పశువుల మేత కొరకు ఉంచడం జరిగింది. దీనికి సంబంధించి రామకృష్ణ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడని దురుద్దేశపూర్వకంగా గిట్టన్నటువంటి గుర్తుతెలియని వారు నిప్పు పెట్టడం జరిగింది తగలబడుతున్నటువంటి గడ్డి నుంచి వస్తున్న మంటలను స్థానికులు గమనించి రామకృష్ణకు సమాచారం అందించగా అతను వెళ్లి చూడగా అప్పటికే గడ్డి మొత్తం తగలబడిపోయింది

# ప్రత్యేక పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఆరోగ్య శాఖ అధికారి

**తెనాలి, మేజర్ న్యూస్ :**

స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా పట్నంలోని 40, 31వార్డులతో పాటు తెనాలి విజయవాడ ప్రధాన రహదారి వెంబడి జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను బుధవారం మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు పరిశీలించారు. రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించడం, కాలువల్లో పూడికలు తీయించుట, రోడ్ల శుభ్రం చేయించుట వంటి పనులను పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు మాట్లాడుతూ ఈనెల స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు తరచూ కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చి నీటిని మాత్రమే త్రాగాలని, బయట ఆహార పదార్థాలు తినవద్దని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటించాలని




ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు దావులూరి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, సానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : డా. త్రివేది

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**



ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వెల్దుర్తి లోని శ్రీ సాయి రంగనాథ నర్సింగ్ హోమ్ వైద్య నిపుణులు డా. త్రివేది ప్రజలకు సూచించారు. ఆయన మాట్లాడుతూ.. మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు ఈ కాలంలో సాధారణంగా కనిపిస్తాయి. కాబట్టి గుంటలు, చెత్త కుప్పల్లో నీరు నిల్వ ఉండకుండా శుభ్రపరచాలి. తాగునీటిని మరిగించి వాడుకోవడం, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. అలాగే చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు జాగ్రత్తలు మరింతగా పాటించాలని సూచించారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సలహా ఇచ్చారు. జాగ్రత్తలు పాటిస్తే చాలా వరకు సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చు. ప్రజల ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందని డా. త్రివేది తెలిపారు.

# ప్రయాణాల్లో జాగ్రత్తగా తప్పనిసరి : వెల్దుర్తి ఎస్ఐ

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**



వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశాలు ఉన్నందున ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వెల్దుర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సమందర్ వలి ప్రజలకు సూచించారు. ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో రోడ్లపై నీరు నిల్వ ఉండటం, గుంతలు కనిపించకపోవడం, వాహనాలు జారి పడే ప్రమాదం అధికంగా ఉంటుంది. కాబట్టి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనాలను వేగంగా నడపకుండా, జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి. రాత్రి సమయంలో హై బీమ్ లైట్లు వాడకుండా, లో బీమ్‌తో ప్రయాణించడం మంచిది అని సూచించారు. అలాగే నాలుగుచక్ర వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం కఠినంగా నిషేధించబడిందని గుర్తు చేశారు. వర్షాకాలంలో ప్రత్యేకంగా స్కూల్, కాలేజ్ విద్యార్థులు బైకులు నడుపుతుంటే జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు. సురక్షిత ప్రయాణం మీ కుటుంబానికి ఆనందాన్ని ఇస్తుందని ఎస్ఐ సమందర్ వలి పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిఎంహెచ్వో డాక్టర్ రవి

**మాచవరం, మేజర్ న్యూస్ :**



మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. రవి , డీఐఓ & నోడల్ ఆఫీసర్ చంద్రన్న సంచార చికిత్స డా. హనుమకుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి రవి మాట్లాడుతూ సీజన వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాశి చల్లార్చి నీటిని మాత్రమే త్రాగాలని ఆయన అన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పర్యవేక్షణ చేసి, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ప్రజలు శుభ్రత పాటించాలి, చుట్టుపక్కల చెత్త నిల్వ ఉండనీయకూడదు, దోమల పెంపు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. జ్వరం, తలనొప్పి, దగ్గు, జలుబు, చర్మంపై దద్దుర్లు లేదా ఇతర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పీహెచ్‌సీని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలందరూ పీహెచ్‌సీ మాచవరం అందించే ఉచిత వైద్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్శన లో స్థానిక ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ప్రసాదరావు, స్థానిక ప్రభుత్వ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో మౌలికవసతులు ఏర్పాటు చేయండి



**తెనాలి, మేజర్ న్యూస్ :**


కొల్లిపర మండలం గుదిబండివారిపాలెం జగనన్న కాలనీలో రోడ్లు లేకపోవడం వల్ల వర్షాలకు ప్రజలు పడుతున్న బాధలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ కోరారు. బుధవారం జగనన్న కాలనీని ఆయనతో పాటు సిపిఎం తెనాలి ఏరియా నాయకులు ములక శివ సాంబి రెడ్డి పరిశీలించారు. అక్కడి ప్రజలు తమ సమస్యలను వారికి విన్నవించారు. పొలాల్లో కాలనీ నిర్మించడం వల్ల కనీసం దారి కూడా ఏర్పాటుచేయనందున కాలనీ మొత్తం నీటిమడుగుగా ఉన్నదని పాములు, క్రిమి కీటకాలు సంచరిస్తూ ప్రాణాంతకంగా ఉన్నదని ప్రజలు చెప్పారు. మురుగునీరు పారేందుకు కాలువ లేకపోవడం వల్ల దోమలు వ్యాపించి అనారోగ్య పాలవుతున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు.

కాలనీలో గడ్డి విపరీతంగా పెరిగి తీవ్ర అనారోగ్య పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని రోడ్లు మురుగు కాలవలు పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు చెందోలు పద్మ, షేక్ రమీ జాబి, సొంటి శివ నాగ దుర్గ, ముద్రబోయిన నాగరాజు, దుర్గాభవాని, వల్లభాపురం శ్రీనివాసరావు, సయ్యద్ రెహానా తదితరులు పాల్గొన్నారు.

# సినిమా టెక్నీషియన్లుగా మహిళలకు ప్రాధాన్యం

**– రాష్ట్రపతి పిలుపును స్వాగతిస్తున్నాం**
**– క్రియేటివిటీ పురుషుల సొత్తు మాత్రమేకాదు!**
**– 'మా–ఏపి' దిలీప్ రాజా**

**తెనాలి, మేజర్ న్యూస్ :**



జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకల్లో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పిలుపు మేరకు జ్యూరీ, కేంద్రం, ప్రాంతీయ ప్యానల్ లోనే కాకుండా సినిమారంగంలో పురుషులతో సమానంగా మహిళలు ముందంజ వేయాలని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు. తెనాలి మండలంలోని పెదరావురు ఫిల్మ్ స్టూడియోలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెమెరా ఉమెన్, మేకప్ ఉమెన్, ఎడిటర్ నుండి 24 విభాగాల్లో మహిళలు టెక్నీషియన్లుగా రాణించడానికీ నిర్మాత దర్శకులు అవకాశాలు కల్పించాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. సృజనాత్మకతలో మహిళలను తక్కువగా అంచనా వేయరాదన్నారు. ఈ సందర్భంగా తాను విజయవాడకు చెందిన సిరి అనే మహిళకు మేకప్ ఉమెన్‌గా అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే కాస్ట్యూమ్ డిజైనర్, ఆన్‌లైన్ ఎడిటర్, కొరియోగ్రాఫర్‌లుగా ఇప్పటికే మహిళలను పరిచయం చేశానన్నారు. తాను 1995 లో చిత్రీకరించిన తొలి టెలిఫిల్మ్ 'కొత్తబాట' కు కెమెరా ఉమెన్‌గా మహిళనే ఎంపిక చేసినట్లుగా దిలీప్ రాజా గుర్తు చేశారు. కాగా ఇప్పటికే భానుమతి, సావిత్రి, విజయనిర్మల, రేవతి, జీవిత, నందినీరెడ్డి, జయ మహిళా దర్శకులుగానూ, ఎమ్. ఎమ్. శ్రీలేఖ సంగీతం, సుచిత్రా చంద్రబోస్ కొరియోగ్రాఫర్, నమ్రతారావ్ ఎడిటర్, కెమేరా ఉమెన్ గా బి. ఆర్. విజయలక్ష్మి తమ సత్తా చూపారని ఆయన వివరించారు. ఎ.ఐ,వీ ఎఫ్.ఎక్స్. లాంటి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలు రాజ్యమేలుతున్న తరుణంలో మహిళ సాంకేతిక నిపుణులు ముందంజ వేయడం వలన సినిమాల విలువలు పెరగటానికి మరింత దోహదపడతాయన్నారు.

# విద్యార్థులు ఆయుర్వేద చికిత్సపై అవగాహన పెంపొందించుకోవాలి




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డు నందు గల హిందూ పార్మశీ కళాశాలలోని పార్మకాగ్నని విభాగం వారు ( ఫార్మాకోగ్నోజీ) 10 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి ముఖ్య అతిథిని, గౌరవ అతిథిని పరిచయం చేశారు. అనంతరం ఆయుర్వేద దైవం అయిన ధన్వంతరి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఫార్మకాగ్నిని విభాగాధిపతి డాక్టర్ యు. నరజ కామాక్షి ఆయుర్వేద దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ ఈ ఏడాది నుంచి ఆయుర్వేద దినోత్సవాన్ని రాత్రి, పగటి సమయము సమానంగా ఉండే సెప్టెంబర్ 23 వ తారీఖును ఆయుర్వేద దినోత్సవంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం లోని ఆయుష్ మంత్రిత్వ శాఖ వారు నిర్వహించినట్టు క్నొనియ చేశారటూరు లోని శ్రీ సాయి ఆయుర్వేద వైద్యశాల అధినేత డాక్టర్ సి హెచ్. వి.ఎస్. కోటేశ్వర రావు మాట్లాడుతూ ఆయుర్వేదం లో మెడికల్ సమస్యలకే కాకుండా వెరికోస్ వెయిన్స్, పైల్స్, ఫిస్టులా వంటి సర్జికల్ సమస్యలను కూడా నయం చేయవచ్చునని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన విజయవాడ లోని ఆయుర్వేద కళాశాల పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. రామకృష్ణ మాట్లాడుతూ ఆయుర్వేద ఔషధాల వాడకంలో పాటు నిత్యజీవన విధానంలో పాటించవలసిన ఆహార నియమాలను గురించి తెలియచేశారు. చిన్న చిన్న సమస్యలైన జలుబు, కఫం వంటి సమస్యలకు గృహ చికిత్స విధానాలను వివరించారు. విద్యార్థులు తమ గమ్యాన్ని చేరటానికి కృషి చేయాలన్నారు. ముఖ్య అతిథులను కళాశాల యాజమాన్యం వారు పుష్పగుచ్ఛం. శాలువా మరియు మొమెంటోలతో ఘనంగా సత్కర్థించారు. కార్యక్రమంలో పార్మకాగ్నొని ఆధ్యాపకులు ఎస్. సరళ. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లు పాల్గొన్నారు. ఐక్యాక్ డైరెక్టర్ డాక్టర్ ఎ. ప్రత్యూష, ఆధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
ఆకుకూరలు,పాలు గుడ్డు తీసుకోవడం ద్వారా పిల్లలు గర్భిణీలు పరిపుష్టిగా ఉంటారని 75 తాళ్లూరు అంగన్వాడి సూపర్వైజర్ మాధవి అన్నారు. బలుసుపాడు గ్రామంలో పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని పెదకూరపాడు అంగన్వాడి సూపర్వైజర్ పెద్ద హిమంబి అన్నారు. శాఖాహారం ఆరోగ్యానికి ఎంతో మేలని ఆమె అన్నారు. బుధవారం పాటిబండ్ల గ్రామం ఎస్సీ కాలనీలోని అంగన్వాడి పాఠశాలలో గర్భిణీ బాలింతలకు పోషక విలువల గురించి వివరించారు.






## అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరియాలి

**– వేద సీడ్స్ ఈడీ తులసి ధర్మచరణ్**





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**
దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం గోరంట్లలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సొసైటీ ( పెద్ద గుడి ) సన్నిధిలో అన్నపూర్ణ దేవి అలంకారణలో ఉన్న అమ్మవారిని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ దర్శించుకున్నారు. వేద పండితులు ధర్మచరణ్ కు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో శుభకార్యం అని, అమ్మవారి ఆశీస్సులు అందరూ పొందాలని, సమాజం మంచిదిశగా నడవాలని కోరారు. దసరా పండుగ అనేది విజయానికి, ధర్మానికి, సత్యానికి ప్రతీక. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం నిండాలని అన్నారు. ఈ పండుగ మనకందరికీ మంచి మార్గాన్ని చూపే శక్తి కలిగించాలని, సమాజం శ్రేయస్సు కోరుతూ, జీవన విధానంలో ధర్మం పాటించాలని పిలుపునిచ్చారు. అమ్మవారి కృపతో అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలిపారు. దేవస్థానం ఆవరణలో బతుకమ్మ సంబరాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. చంద్రశేఖర్, దేవస్థాన చైర్మన్ కంచర్ల ఆంజనేయులు, అధ్యక్షులు యర్రంశెట్టి శెట్టివేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి గజవల్లి శివన్నారాయణ, కోశాధికారి దేవరశెట్టి సురేష్, ఉపాధ్యక్షులు దేవరశెట్టి (చిన్ని) సత్యనారాయణ, ఆళ్ల శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐడిబిఐ బ్యాంకు సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట ఏరియా ప్రభుత్వాసుపత్రిలో ఐడిబిఐ బ్యాంకు నరసరావుపేట శాఖ వారి సహకారంతో సుమారు మూడు లక్షల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు గురికావడంతో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సూచన మేరకు టీడీపీ నాయకులు వెన్నా రవీంద్రరెడ్డి,న్యాయవాది డాక్టర్ గోదా రమేష్ కుమార్ నరసరావుపేట ఐడిబిఐ బ్యాంకు మేనేజర్ కె. భవ్య భారతిని సంప్రదించగా వారు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించడంతో ఈ రోజు నరసరావుపేట ఏరియా ప్రభుత్వాసుపత్రిని నరసరావుపేట ఏరియా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తో కలిసి ఐడిబిఐ బ్యాంకు మేనేజర్ కె. భవ్య భారతి సందర్శించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన పనులు పర్యవేక్షించారు. ప్రభుత్వాసుపత్రి కి వచ్చే రోగులు మరియు వారి బంధువుల దాహార్తిని తీర్చేందుకు మా బ్యాంకు సహకారంతో మినరల్ మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ఐడిబిఐ బ్యాంకు మేనేజర్ కె. భవ్య భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండ్ ఎన్. సురేష్ బాబు, ఆర్ ఎం ఓ ఏడుకొండలు, టీడీపీ నాయకులు వెన్నా రవీంద్రరెడ్డి, పాల్గొన్నారు.

## మూడో రౌండ్ చెస్ పోటీల్లో సంచలన ఫలితాలు నమోదు

**– విజ్ఞాన్ యూనివర్సిటీలో రసవత్తరంగా చెస్ పోటీలు**





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** విజ్ఞాన్ యూనివర్సిటీ, 62వ జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్ మూడో రౌండ్‌లో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. తమిళనాడుకు చెందిన టాప్ సీడ్ పీ. ఇనియన్‌ను మహారాష్ట్ర ఆటగాడు దిలీప్ భోయిర్ పరాస్ డ్రాలో నిలిపాడు. రైల్వేల జీఎం సయంతన్ దాస్ను కేవలం 12 ఏళ్ల ఆంధ్ర ప్రతిభావంతుడు అందమాల హేమల్ వర్షన్ ఓడించి సంచలనం సృష్టించాడు. మూడో రౌండ్ ముగిసే సరికి 27మంది ఆటగాళ్లు చెరో మూడు పాయింట్లతో అగ్రగాములుగా ఉన్నారు. సెమీ స్లావ్ డిఫెన్స్‌లో ఇనియన్ వరుసగా రెండు తప్పిదాలు చేయడంతో దిలీప్ అందిపుచ్చుకున్నాడు. ఎక్స్ఛేంజ్ సాక్రిఫైస్‌తో ఆధిక్యం సాధించిన దిలీప్, క్వీన్‌తో చెక్‌మేట్ ప్రయత్నంలో బిషప్ త్యాగం తప్పుగా చేయడంతో ఇనియన్ తిరిగి సమతుల్యం సాధించాడు. చివర్లో ఇనియన్ పాన్ ప్రమోషన్‌ను దిలీప్ నైట్ సాక్రిఫైస్‌తో అడ్డుకోవడంతో 71 మూవ్‌ల తర్వాత గేమ్ డ్రాగా ముగిసింది. కేవలం 12 ఏళ్ల హేమల్ వర్షన్ సిసిలియన్ డిఫెన్స్‌లో జీఎం సయంతన్ దాస్పై ఘనవిజయం సాధించాడు. రూక్, మైనర్ పీస్ ఎండ్గేమ్‌లో రెండు అదనపు పాన్ల ఆధిక్యం సాధించిన హేమల్, నైట్ త్యాగం చేసి పాన్‌ను ఎనిమిదవ వరుసకు ప్రమోట్ చేయడంతో దాస్ రాజీనామా చేశారు.

రుయ్ లోపెజ్ ఆరంభంలో ఒడిశా ఆటగాడు నిల్సు పట్టనాయక్ 30వ మూవ్ వరకు సమతుల్యంగా పోరాడాడు. రెండో సీడ్ జీఎం సూర్యశేఖర్ గంగూలీ (PSPB) 28వ మూవ్‌లో క్వీన్ మార్పు తర్వాత నాలుగు కనెక్టెడ్ పాన్లతో స్పష్టమైన ఆధిక్యం పొందాడు. 31వ మూవ్‌లో నిల్సు సెంటర్ పాన్‌ను తప్పుగా పట్టుకోవడంతో గంగూలీ సులభంగా గెలిచాడు. జీఎం ఎస్.పి. సేతురామన్ అర్నవ్ అగర్వాల్ (ఉ.ప్ర. )లిలిపై కింగ్స్ ఇండియన్ డిఫెన్స్‌లో విజయం సాధించాడు. రూక్‌ను బిషప్‌తో మార్చుకున్న సేతు, మధ్యలో రెండు పాన్ల దూకుడుతో గెలుపొందాడు. జీఎం కృష్ణన్ సశికిరణ్ (PSPB) ఎదురుగా ప్రఖర్ త్రిపాఠి (ఉ.ప్ర.) 17, 18 మూవ్‌లలో వరుస తప్పిదాలు చేసి గేమ్‌ను కోల్పోయాడు.

ఐదుసార్లు కామన్వెల్త్ చాంపియన్ జీఎం అభిజీత్ గుప్తా, తమిళనాడు అండర్–15, అండర్–17 చాంపియన్ ఎస్. హరిదేవ్ అదృష్టవశాత్తూ విజయం సాధించాడు. 25వ మూవ్‌లో క్వీన్‌ను వదిలిపెట్టినప్పటికీ, హరిదేవ్ పట్టుకోకపోవడంతో గుప్తా చివరికి పైచేయి సాధించాడు. ఆంధ్ర ప్రముఖ ఆటగాడు జీఎం లలిత్ బాబు, ట్రాంపోవ్‌స్కీ ఆరంభంలో లివేదాంత్ గార్గ్ (ఛత్తీస్‌గఢ్)లిపై ఎగబాకిన గేమ్‌లో 45 మూవ్‌లలో గెలిచాడు. జీఎం ఎలెక్ట్ ఎస్. రోహిత్ కృష్ణ (తమిళనాడు), లిఅభిషేక్ కెల్కర్ (మహారాష్ట్ర)లిపై నిమ్జో ఇండియన్ డిఫెన్స్‌లో ఎక్స్ఛేంజ్ ఆధిక్యం సాధించి గెలిచాడు.
యువకుడు ఆదిక్ లెనిన్ థెఫేన్, జమ్మూ & కశ్మీర్ ఐఎం సోహమ్ కామోత్రాను కేవలం 28 మూవ్‌లలో ఓడించాడు.

